# అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహిమ్ అజ్మయీన్ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్రకు గట్టి సాక్షులు, ఆయా సాక్షులను వృథా చేయువాడు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తృత్వమును వృథా చేయదలచును, అనుచరులను గౌరవించినవారే ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను గౌరవించినవారగుదురు, అనుచరులను గౌరవించనివారు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను గౌరవించరు

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 16.03.2018 తేదీన - మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహిమ్ స్థానమును ప్రస్థావించుచు ఒక చోట హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహిమ్ అజ్మయీన్ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్రకు గట్టి సాక్షులు. ఆయా సాక్షులను వృథా చేయువాడు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తృత్వమును వృథా చేయదలచును. అనుచరులను గౌరవించినవారే ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను గౌరవించినవారగుదురు. అనుచరులను గౌరవించనివారు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను గౌరవించరు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రేమించి అనుచరులను ద్వేషించే అవకాశము లేదు. వారిట్లనిరి. అనుచరుల పవిత్ర వర్గము ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఎన్నడు వీడలేదు. వారి మార్గములో ప్రాణాలర్పించుటకు వెనుకాడలేదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమలో వారెంతగా లీనమైనారనగా ప్రతి బాధ, దుఃఖమును భరించుటకు సిద్ధమైరి.

అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహిమ్ ఈ స్థానమును ప్రతి అహ్మది గుర్తుంచుకోవలెను. అనుచరుల జీవితము మనకు ఆదర్శము. వారిని మనము మన జీవితములో భాగముగా చేసుకోవలెను. నేనిప్పుడు కొందరు అనుచరుల సంఘటనలను ప్రస్తావింతును.

అబూదజానా అన్సారి నామము గల అనుచరులులొకరుండిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు వలస రాకముందే వారు ఇస్లాం స్వీకరించిరి. వీరు మదీనా వాస్తవ్యులు. బదర్ యుద్ధములో పాల్గొని గొప్ప ధైర్యసాహసాలను కూడ ప్రదర్శించిరి. ఉహద్ యుద్ధములో పాల్గొను అనుగ్రహము కూడ వీరికి లభించెను. యుద్ధము తికమక అయిన తరువాత ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చుట్టు మిగిలిన అనుచరులలో వీరు కూడ వుండిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను రక్షించుటలో వీరు తీవ్రగాయాలపాలైరి. అయినను వీరు వెనుకడుగు వేయలేదు. యమామ యుద్ధములో ములైసలమా కజ్జాబ్‌కు వ్యతిరేకంగా యుద్ధము చేయుచుండగా వీరు అమరులైరి. లోపలి నుండి మూసివేయబడిన కోట తులుపులను తెరుచుటకు వీరు ఒక ప్రణాళిక రచించిరి. నన్ను గౌడ పై నుండి లోపల విసిరేయమని వారు తమ మిత్రులతో అనిరి. ఇలా వారిని విసిరేయడంతో లోపల పడ్డప్పుడు వారి కాలు విరిగెను. అయినను చాలా వీరత్వముతో యుద్ధము చేయుచు కోట తలుపులు తెరిచిరి. తద్వారా ముస్లిములు లోపలికి ప్రవేశించిరి. ఈ విధముగా యుద్ధము చేయుచు వారు అమరులైరి. ఒక సారి వ్యాధికి గురైనప్పుడు తమ మిత్రునితో ఇట్లనిరి. బహుశా అల్లాహ్ తఆలా నా రెండు కర్మలను స్వీకరించును. ఒకటి ఏమనగా నేను అనవసర మాటలు మాట్లాడను. చాడీలు చెప్పను. ప్రజల వీపున వారి మాటలు మాట్లాడను. రెండవ విషయమేమనగా ఏ ముస్లిం పట్ల నా హృదయములో కుట్ర, కోపము లేదు. హజ్రత్ ముహమ్మద్ ముసల్లమ ఆరంభ అన్సారీ ముస్లిములలో ఒకరు. చాలా వీరులైన మానవులు. ఉహద్ యుద్ధములో ముహమ్మద్ బిన్ ముసల్లమ స్థిరత్వముతో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంట నిలిచిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక

సందర్భమున వారికి తమ ఖడ్గము అందించుచు ఇట్లనిరి. అన్యారాధకులతో మీకు యుద్ధము ఏర్పడినప్పుడు ఈ ఖడ్గముతో నీవు యుద్ధము చేయుము. ముస్లిములు పరస్పరము యుద్ధము చేయునప్పుడు ఈ ఖడ్గమును విరిచివేసి, నీతో మరొకరు యుద్ధము చేయనంత వరకు లేదా మరణము వచ్చునంత వరకు ఇంట్లో కూర్చొనుము. వారీ ఉపదేశమును పాటించిరి. హ్రజత్ ఉస్మాన్ రజియల్లాహు తఆలా అన్హు అమరులైన తరువాత ఆ ఖడ్గమును విరిచివేసి, కలపతో ఒక ఖడ్గము సిద్ధము చేసుకొనిరి. కొందరు అనుచరులు ఇట్లనిరి. హ్రజత్ ఉస్మాన్ అమరులైన తరువాత ముస్లిములలో పీడనము ఏర్పడెను. కాని ముహమ్మద్ బిన్ మునల్లమపై దాని ప్రభావము పడలేదు. మోసముల నుండి తిప్పించుకొనుటకు వారు ఒంటరి జీవితము గడిపిరి.

ధర్మమును అంతము చేయుటకు దాడి చేసే అన్యారాధకులతో యుద్ధము చేయుమని ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించినందున వారు యుద్ధము చేసిరి. ముస్లిములు ఈ ఆదేశమును పాటించినంత వరకు వారికి శక్తి వుండెను. వారు విజయము సాధించిరి. పరస్పరము యుద్ధములు మొదలైనప్పుడు, దాంబికుల మాటలను నిమ్మ ఒకరు మరొకరి తలలు నరకడం మొదలైనప్పుడు ప్రభుత్వములు నడిచినవి కాని ఐక్యత లేకుండెను. అనంతరం క్రమేణ ప్రభుత్వములు కూడ బలహీనమైపోయినవి. నేడు ముస్లిములలో పరస్పరం విభేదాలు అధికమైనట్లు మనము చూడవచ్చును. అంధకార కాలము తరువాత కాంతి కాలము వచ్చును అనగా మసీహ్ మౌవూద్ కాలము వచ్చినప్పుడు మసీహ్ మౌవూద్‌ను నమ్మవలెను. జమాఅత్‌తో కలిసి వుండుము. ఇందులోనే శుభము గలదు. ఆ వచ్చిన వారిని నమ్మకుండా ముస్లిములు తమ దేశములలోనే పరస్పరం రక్తపాతమునకు పాల్పడుచున్నారు. దీని కారణముగానే నేడు ముస్లిమేతరులు ఆచరణాత్మకముగా ముస్లిములను పాలించుచున్నారు.

మరొక అదృష్టవంతులైన ఆరంభ అనుచరులు హ్రజత్ అబూ అయ్యూబ్ అన్సారి కూడ వుండిరి. మదీనాలో ఆతిథ్యమిచ్చే అనుగ్రహము వీరికి లభించెను. మక్కా నుండి ప్రస్థానము చేసిన తరువాత వీరి గృహములోనే ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం విడిది చేసిరి. పై అంతస్థులో అబూ అయ్యూబ్ అన్సారి వుండేవారు. క్రింది భాగమును ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు అప్పగించిరి. సుమారు 6,7 సంవత్సరములు ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి గృహములోనే నివాసముండిరి. ఆతిథ్య హక్కును కూడ వారు గొప్పగా చెల్లించుటకు కృషి చేసిరి. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం భుజించిన తరువాత మిగిలిన ఆహారము వీరు సేవించేవారు. మిగిలిన ఆహారములో ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేతి వ్రేళ్ళ గుర్తులు వున్న చోట నుండి వారు తినేవారు. ప్రేమానురాగ, అభిమాన విచిత్ర కథనములివి.

హ్రజత్ అబూ అయ్యూబ్ అన్సారి అన్ని యుద్ధములలో పాల్గొనిరి. ఖైబర్ యుద్ధములో యూదుల నాయకుడు మరణించిన తరువాత అతని కూతురు సఫియ్యను ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వివాహము చేసుకొనిరి. రెండవ రోజు ఉదయం ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం నమాజు చదువుటకు బయటికి రాగా అబూ అయ్యూబ్ అన్సారి కాపలా కొరకు నిలిచివుండిరి. నీవెందుకు కాపలాకు నిలబడినావని ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని అడిగిరి. బదులుగా వారిట్లనిరి. హ్రజత్ సఫియ్యా సమీప బంధువులకు మన ద్వారా నష్టము వాటిల్లెను. ప్రతీకారము తీసుకొనుటకు ఎవరైనా ప్రయత్నింవచ్చునని నాకు ఆలోచన కలిగెను. అందుకే నేను కాపలాకు వచ్చితిని. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి కొరకు ఇట్లు దుఆ చేసిరి. ఓ అల్లాహ్! రాత్రంతా నా రక్షణ కొరకు ఇతడు నిలబడినట్లు నీవు అబూ అయ్యూబ్‌ను రక్షించుము. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి రక్షణ, శాంతి కొరకు దుఆ చేసిన ఫలితము ఇట్లు వెలువడెను. వారు అనేక యుద్ధములలో పాల్గొనిరి. ప్రతి చోట విజయముతో తిరిగివచ్చిరి. చాలా సుదీర్ఘ జీవితము పొందిరి.

ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరో అనుచరుడు అరబ్‌లో ప్రఖ్యాత కవి అయిన హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహా కూడ వుండిరి. ప్రవక్త కవి బిరుదుతో ఖ్యాతి చెందిరి. బదర్ యుద్ధము తరువాత విజయ వార్త మదీనాలో అందించేవారు వీరే. హ్రజత్ ఉర్వ ఇట్లు ఉల్లేఖించిరి. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సమావేశము వద్ద నుండి వెళ్లిరి. అందులో ముస్లిములు, అన్యారాధకులు, యూదులు కలిసి మెలిసి కూర్చొనివుండిరి. ఆ సమావేశములో హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ కూడ వుండిరి. వారు సమావేశ సమీపమునకు రాగా స్వారి వలన

దుమ్ము ధూళి లేచెను. అబ్దుల్లాహ్ బిన్ అబీ తమ చద్దరుతో ముక్కు మూసుకొని మాపై దుమ్ము వేయకుమని అనెను. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వారికి అస్సలాము అలైకుమ్ తెలిపి వారిని అల్లాహ్ తఆలా వైపు ఆహ్వానించిరి. వారికి ఖుర్ఆన్ వినిపించిరి. అబ్దుల్లాహ్ బిన్ అబీ ఇట్లనెను. ఇది మంచిది కాదు, నీవు చెప్పేది నిజమైనచో మా సమావేశములలో మాకు ఇబ్బంది కలిగించకుము. తమ గుడారము వైపు తిరిగిపొమ్ము. నీ వద్దకు వచ్చిన వారికి తెలుపుము. ఓ రసూలుల్లాహ్! మీరు మా సమావేశములకు రాగలరు. మాకు ఆనందము కలుగును. ఆయా నాయకులు, ప్రాపంచికులను లెక్క చేయకుండా హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహా ఇలా అనుట వారి అభిమానము, ప్రేమను సూచించును.

హజ్రత్ ఇబ్నె అబ్బాస్ ఇట్లు ఉల్లేఖించిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక యుద్ధములో తమ అనుచరులను పంపిరి. వారిలో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహా కూడ వుండిరి. జుమా రోజు కావడంతో ఇతర అనుచరులు ఉదయం వెళ్లిపోగా నేను జుమా నమాజ్ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వెనుక చదివిన తరువాత బయలు దేరి వారి వద్దకు చేరుకుంటానని వీరు భావించిరి. నమాజ్ తరువాత వారిని మస్జిద్‌లో చూచి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నీవు నీ మిత్రులతో కలిసి ఎందుకు వెళ్ళలేదు? వారిట్లనిరి. ఓ రసూలుల్లాహ్! జుమా నమాజ్ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వెనుక చదవాలని నాకు గట్టి కోరిక వుండెను. కనుక హుజూర్ ఖుత్బా విని అనంతరం బయలు దేరి వారి వద్దకు చేరుకుంటానని నేను భావించితిని. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. భూమిలో వున్నదంత మీరు ఖర్చు చేసినను ఆజ్ఞానుసారము వేకువజామున బయలు దేరిన వారికి సమానంగా నీవు పుణ్యము పొందలేవు. అనంతరం కథనములలో ఇట్లు గలదు. ఏదేని యుద్ధము లేదా కార్యమునకు వెళ్లదలచినచో అందరి కంటే ముందు వారు సైన్యములో చేరేవారు. అందరి తరువాత మదీనా తిరిగి వచ్చేవారు.

హజ్రత్ ఉర్వ బిన్ జుబైర్ ఇట్లు ఉల్లేఖించిరి. మౌతా యుద్ధములో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ జైద్ బిన్ హార్సను సైన్యాధికారిగా చేసి, ఇట్లనిరి. వీరు అమరులైనచో హజ్రత్ జాఫర్ బిన్ అబీ తాలిబ్ సైన్యాధికారులగుదురు. వారు కూడ అమరులైనచో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహా నాయకత్వము వహింతురు. అబ్దుల్లాహ్ కూడ మరణించినచో ముస్లిములు తమకిష్టమైన వ్యక్తిని నాయకునిగా ఎన్నుకోవచ్చును. ఈ సైన్యము బయలు దేరే సమయము వచ్చినప్పుడు అబ్దుల్లాహ్ బిన్ రవాహా ఏడ్వసాగిరి. మీరెందుకు ఏడ్చుచున్నారని ప్రజలడిగిరి. అల్లాహ్ ప్రమాణము! నాకు ప్రపంచము పట్ల ప్రేమ అస్సలు లేదు. కాని ఈ సూక్తి وَاِنۡ مِّنۡكُمۡ اِلَّا وَارِدُهَا ۚ كَانَ عَلٰى رَبِّكَ حَتۡمًا مَّقۡضِيًّا ప్రకారము ప్రతి వ్యక్తి ఒక సారి తప్పక అగ్నిలో ప్రవేశించునని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పినట్లు నేను విన్నాను. నిటారు వంతెన దాటిన తరువాత నా పరిస్థితి ఎట్లుండునో నాకు తెలియదు. అల్లాహ్ తఆలాతో భయపడే వారి గురించి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మంచి వార్త అందించిన విషయము కూడ తెలియును. మౌతా యుద్ధపు సైన్యాధికారులు స్వర్గములో స్వర్ణ సింహాసనములనధిష్ఠించినట్లు నేను చూచితినని పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపిరి.

యుద్ధ మైదానములో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహా వీరోచితంగా పోరాడిరి. ముస్అబ్ షైబహ్ ఇట్లనిరి. హజ్రత్ జైద్, హజ్రత్ జాఫర్ అమరులైనప్పుడు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ మైదానములో ముందుకు వచ్చిరి. వారికి బర్ఛి తగిలినప్పుడు రక్తము శరీరము నుండి ప్రవహించసాగెను. తమ చేతులు ముందుకు చాపి రక్తము తీసుకొని తమ ముఖానికి రుద్దుకొనిరి. అనంతరం శత్రువులు, ముస్లిముల వరుసల మధ్య పడిపోయిరి. కాని తుది శ్వాస వరకు సైన్యాధికారిగా ముస్లిములను ప్రోత్సహించిరి. చాలా ప్రభావిత రూపములో ముస్లిములను ఉత్సాహ పరచిరి. తమ సహాయము కొరకు పిలిచిరి. ఓ ముస్లిములారా! మీ సోదరుని శవము శత్రువుల మధ్య పడివున్నది. ముందుకు కదలండి! తమ సోదరుని దారి నుండి శత్రువులను దూరము తరిమికొట్టండి! అని అనిరి. అప్పుడు ముస్లిములు శత్రువులపై వరుసగా దాడులు చేసిరి. ఇంతలోనే హజ్రత్ అబ్దుల్లాహ్ అమరులైరి.

వారి ఒక ప్రత్యేకత గురించి వారి విధవరాలు ఎంతో అందమైన సాక్ష్యమిచ్చిరి. రెండు రకాతులు నఫిల్ నమాజు చదవనంత వరకు ఇంటి నుండి బయటికి వెళ్లేవారు కాదు. ఇదే విధముగా ఇంటికి వచ్చినప్పుడు కూడ

మొదట వజూ చేసుకొని రెండు రకాతులు నఫిల్ నమాజ్ చదివేవారు. హజ్రత్ అబూలైల ఇట్లనిరి. ఒక సారి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖుత్బా ప్రసంగించుచుండగా ప్రజలారా కూర్చోండని పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి. ఖుత్బా వినుటకు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహా మస్జిద్ బయట నుండి వచ్చుచుండిరి. వారక్కడే కూర్చొనిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారినుద్దేశించి ఇట్లనిరి. زَادَكَ اللّٰهُ حِرْصًا عَلٰى طَوْعِيَةِ اللّٰهِ وَطَوْعِيَةِ الرَّسُوْلِ అనగా ఓ అబ్దుల్లాహ్ బిన్ రవాహా! అల్లాహ్ అతని ప్రవక్త పట్ల విధేయత గల నీ ఈ స్ఫూర్తిని మరింత పెంచుగాక!

వారొక గొప్ప కవి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆస్థాన కవులలో కాబ్ బిన్ మాలిక్, హజ్రత్ హస్సాన్ బిన్ సాబిత్‌తో పాటు మూడవ ప్రముఖ కవిగా వీరుండిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గురించి హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహా అన్న ఒక పంక్తిని వారి గొప్ప పంక్తిగా భావించవచ్చును. ఆ పంక్తి వారి హృదయ భావమును మంచిగా తెలుపును. హజ్రత్ అబ్దుల్లాహ్ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనుద్ధేశించి ఇట్లనిరి. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద సత్యము, మంచితనమును ప్రకటించుటకు స్పష్టమైన, కాంతివంతమైన నిదర్శనములు లెకున్నను వారి ముఖము మాత్రమే వారి సత్యమునకు సరిపోవును. అది వారి సత్యమును ప్రకటించుచున్నది. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన ప్రేమికులు వీరు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఖమును తిలకించి వారి సత్యమును గుర్తించిరి.

చరిత్రలో ఇద్దరు చిన్న వయసుగల సోదరుల ప్రస్థావన మనకు లభించును. వారు ఆశ్చర్యకర ధైర్యము కలిగివుండిరి. హజ్రత్ మఆజ్ బిన్ హారిస్ బిన్ రఫాఅ, హజ్రత్ మవూజ్ బిన్ హారిస్ బిన్ రఫాఅ. బదర్ యుద్ధములో వీరు పాల్గొనిరి. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజియల్లాహు అన్హు ఇట్లు ఉల్లేఖించిరి. యుద్ధము మొదలైనప్పుడు నేను నా కుడి ఎడమ చూచితిని. అన్సార్‌లోని ఇద్దరు నవయువకులు నా ప్రక్కన నిలిచివుండిరి. వారిని చూచి నేను కాస్త నిరాశకు గురైతిని. ఈ పిల్లలు నాకెలా రక్షణ కల్పిస్తారని ఆలోచించుచుండగానే వీరిలోని ఒక బాలుడు నన్ను చిన్నగా ఇట్లడిగెను. మక్కాలో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను బాధ పెట్టిన అబూజహల్ ఎక్కడున్నాడు? అతన్ని హతమార్చుతానని లేదా అతన్ని హతమార్చుటలో ప్రాణాలర్పిస్తానని నేను అల్లాహ్ తఆలాతో ప్రతిజ్ఞ చేసినాను. నేను అతనికి సమాధానమివ్వకముందే రెండవ వైపు నుండి కూడ బాలుడు ఇదే ప్రశ్న అడిగెను. నేను వారి సాహసమును చూచి ఆశ్చర్యానికి గురైతిని. ఎందుకనగా అబూజహల్ సైన్యాధికారి. అతని నలు వైపుల అనుభవజ్ఞులైన సైనికులుండిరి. చెయ్యితో సంజ్ఞ చేయుచు అతడే అబూజహల్ అని నేనంటిని. అబ్దుర్రహ్మాన్ ఇట్లనిరి. నేను సంజ్ఞ చేయగానే ఇద్దరు పిల్లలు పిట్ట వలె పరుగెత్తుతు శత్రువులను చీల్చుచు అక్కడికి చేరుకొని అతివేగంగా దాడి చేసి, అబూజహల్‌ను క్రింద పడవేసిరి. అబూజహల్ అతని అనుచరులు చూస్తూవుండిపోయిరి. ఇక్రమ బిన్ అబూజహల్ తన తండ్రి వెంట వుండెను. అతడు తన తండ్రిని రక్షించుకోలేక పోయెను. కాని మఆజ్‌పై దాడి చేసి వారి కుడి చెయ్యిని కోసివేసెను. అది వ్రేలాడసాగెను. మఆజ్ ఇక్రమను వెంబడించెను. కాని తప్పించుకొనిరి. తెగిన చెయ్యి యుద్ధము చేయుటలో ఆటంకము కలిగించుచున్నందున మఆజ్ దానిని గట్టిగా గుంజి శరీరము నుండి విడదీసి యుద్ధము చేసిరి. ఆ పిల్లల్లో విశ్వాస అభిమానముండెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమ వుండెను. తద్వారా వారు అభయులైరి. ఇస్లాంను అంతమొందించదలచిన, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను చాలా సంవత్సరములు ఇబ్బంది పెట్టిన వ్యక్తిని మేము చంపాలని వారు కంకణం కట్టుకొనిరి.

ఖుత్బా జుమా చివరలో హుజూరె అన్వర్ గౌ॥ అల్‌హాజ్ ఇస్మాయీల్ బి.కె.ఆడు గారి మరణ వార్త తెలిపి వారి సద్గుణములను ప్రస్తావించి జుమా నమాజ్ తరువాత వారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివించిరి.

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

..........................................................................

..........................................................................

..........................................................................